. **ఆకాశవాణి,**

**ప్రాంతీయ వార్తలు**

**19.06.2024** **సమయం .13.10 గంటలు**

**1** సామాజిక బాధ్యత, మానవతా కోణంతో రాష్ట్రంలో రుణాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లను కోరారు.

**2.** బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం ప్రారంభించారు

**3.** ప్రపంచ సికిల్ సెల్ అంటే రక్తహీనత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు నుంచి జూలై 3వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

Early- SLBC:

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 కోసం రాష్ట్ర రుణ వితరణ ప్రణాళికను 6 లక్షల 33 వేల కోట్ల రూపాయిలకు పైగా నిర్ణయించింది. ఈ మేరకు రుణవితరణ ప్రణాళికను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు

భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో కలసి హైదరాబాద్ లో ఈ ఉదయం విడుదల చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 160 శాతం పైగా అధికం. ఇందులో ప్రాధాన్యతా రంగాలకు 2 లక్షల 85 వేల కోట్ల రూపాయలు కేటాయించగా వ్యవసాయ రంగానికి లక్షా 34 వేల కోట్ల రూపాయిలకు పైగా కేటాయించనున్నట్లు ప్రణాళిక పేర్కొంది. ఇందులో వ్యవసాయ మౌలిక సదుపాయాలకు 5 వేల 197 కోట్ల రూపాయిల వరకు కేటాయిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. కాగా, గత ఏడాది రాష్ట్రంలో బ్యాంకులు లక్ష్యాలను మించి రుణ వితరణ చేసినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. అలాగే పలు కేంద్ర పథకాల కింద రుణ సదుపాయాల విషయంలో కూడా అన్ని జిల్లాలూ లక్ష్యాలను అధిగమించి రుణ సదుపాయాలు కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు.

---MSL

యాడ్ SLBC

ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రుణ వితరణ ప్రణాళిక పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయం, భూ గర్భ జలాలపైనే ఆధార పడిందనీ, అందుకు తగిన పద్ధతిలో రుణ వితరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకుల ప్రాతినిధ్యాన్ని పెంచాలనీ, బీమా పథకాల ప్రయోజనాలు మరింత మందికి అందేలా చొరవ చూపాలనీ సూచించారు. ఏటా లక్ష ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామనీ, ఆయిల్ పామ్ రైతులకు మరింత మందికి సాయం

అందేలా చూడాలనీ కోరారు. రానున్న కొద్ది రోజుల్లో ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ ఫాక్టరీ వచ్చే అవకాశం ఉందని అన్నారు.  . ఆహార శుద్ధి కర్మాగారాలకు, అనుబంధ రంగ సంస్థలకూ బ్యాంకులు సాయం పెంచాలని మంత్రి కోరారు.

------MSL

**PM NALANDA EARLY**

బీహార్‌లోని రాజ్‌గిర్‌లో నలంద విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం ప్రారంభించారు. కొత్త క్యాంపస్‌లో ఫలకాన్ని ఆవిష్కరించిన నరేంద్ర మోదీ, ఒక మొక్కను కూడా నాటారు. నలందా చారిత్రక ప్రదేశం సందర్శన సందర్భంగా పోలీసులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. భారత పురావస్తు శాఖ ASI పాట్నా సర్కిల్‌లోని సూపరింటెండింగ్, గౌతమి భట్టాచార్య పురాతన నలందా శిధిలాల గురించి నరేంద్రమోదీకి వివరించారు. ఈరోజు నలంద సందర్శనకు ముందు, నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం X లో ఒక సందేశం ఇస్తూ... "ఇది మన విద్యా రంగానికి చాలా ప్రత్యేకమైన రోజని వ్యాఖ్యానించారు. ఈ విశ్వవిద్యాలయం విద్యా అవసరాలను తీర్చడంలో ఖచ్చితంగా చాలా ముందుకు వెళ్తుందని అన్నారు.

**ఎస్ . ఎస్ డి**

**WORLD SICKLE CELL DAY**

ఈరోజు ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం పాటిస్తున్నారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ లోని దిండోరి లో జరిగే కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ హాజరవుతున్నారు. సికిల్ సెల్ వ్యాధి అనేది జన్యుపరమైన రుగ్మత. దీని ద్వారా

ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాల కొరత ఏర్పడుతుంది. అయితే సురక్షితమైన రక్తమార్పిడి ద్వారా సికిల్ సెల్ వ్యాధిగ్రస్థులకు చికిత్స అందించవచ్చు. ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు నుంచి జూలై 3వ తేదీ వరకు తెలంగాన రాష్ట్రవ్యాప్తంగా  ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో ఈరోజు సికిల్ సెల్ పక్షోత్సవాలు జరుగుతున్నాయని కలెక్టర్ కుమార్ దీపక్ చెప్పారు. సికిల్ సెల్ నిర్మూలన పక్షోత్సవాల సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత పాల్గొన్నారు.

..ptc manchiryal, nsd

**బండి సంజయ్ పర్యటన:**

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, బండి సంజయ్ కుమార్  తొలిసారి కరీంనగర్ జిల్లాకు రావడం తో ఉమ్మడి  కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి జిల్లా ప్రారంభ పాయింట్ అయిన శనిగరం లో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు మంత్రి ఈ సాయంత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుంటారు.  అనంతరం మంత్రి నాయకు లు, కార్యకర్తలతో సమావేశమవుతారు. రాత్రి 7 గంటలకు సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ స్వామి ఆలయాన్ని దర్శించుకొని, స్థానిక కార్యకర్తలతో సమావేశమవుతారు.

-పిటిసి, కరీంనగర్ రాజన్న సిరిసిల్ల  జిల్లా

**PM-YOGA VIDEO**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం 10వ విడత కార్యక్రమం జరగనున్న సందర్భంగా  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సామాజిక మాధ్యమంలో శశాంక ఆసన భంగిమను ప్రదర్శించే వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. ఈ భంగిమ ఆరోగ్య ప్రయోజనాలను ఆ వీడియోలో వివరించారు. దానిని ఎలా వేయాలో సూచనలను అందించారు. మలబద్ధకం, వెన్నునొప్పి, టెన్షన్, కోపాన్ని తగ్గించడంలో శశాంకాసనం సహాయపడుతుందని ప్రధానమంత్రి తెలిపారు. అధిక రక్తపోటు, ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న రోగులు ఈ ఆసనం వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని లేదా పూర్తిగా మానుకోవాలని ప్రధానమంత్రి  సూచించారు.

**NSD**

Khammam –house sites

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈరోజు ఖమ్మంలో,  తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం మూడవ మహాసభలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం జర్నలిస్టులు చేసిన కృషి  ప్రజలకు తెలిసునని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్ కార్డుల గడువును మరో

మూడు నెలలు పొడిగిస్తూ కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని మంత్రి చెప్పారు.

పి.టి.సి. ఖమ్మం

**వర్షం....**

రాష్ట్రంలో ఈరోజు రేపు వారాలలో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. జిల్లావ్యాప్తంగా నిన్న సగటున 23.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం తెలిపారు. వరంగల్ జిల్లాలోని దుగ్గొండి, నల్లబెల్లి, ఖిల్లా వరంగల్లో తేలికపాటి వర్షపాతం నమోదు కాగా, గీసుకొండ, నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, సంగెం, వరంగల్, నెక్కొండ మండలాలలో ఒక మోస్తరు వర్షపాతం నమోదయింది. **రాజన్నసిరిసిల్లలో వర్షం......**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామాల్లో కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లపై నీరు ప్రవహించింది. ఎండ, ఉక్కపోత తో సతమతమవుతున్న ప్రజలకు నిన్న కురిసిన వర్షం కాస్త ఉపశమనం కలిగించింది.

-పిటిసి, రాజన్న సిరిసిల్ల , -పిటిసి, వరంగల్, డెస్క్

**ధరణి దరఖాస్తులు.....**

ధరణి పెండింగ్  దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లతో ధరణి దరఖాస్తుల పరిష్కారాం వాటి పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రత్యేక కార్యాచరణ  చేపట్టి ,వారం రోజుల్లో  పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓలు, అన్ని మండలాల తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-పిటిసి, వరంగల్

**ఉచిత శిక్షణ :**

తెలంగాణ బిసి స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్, 2025 ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ పరీక్ష కు ఉచిత దీర్ఘకాలిక శిక్షణ ఇవ్వనున్నట్లు సంగారెడ్డిజిల్లా  బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ తెలిపారు. డిగ్రీ అర్హత కలిగిన వారు శిక్షణ కోసం www.tgbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో ఈరోజునుంచి, జూలై 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన  తెలిపారు. ఇందుకు అభ్యర్థులను అర్హత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.   అర్హత పరీక్ష జూలై

7న నిర్వహించనున్నారు. శిక్షణ తరగతులు జులై 18 నుండి వచ్చే ఏడాది ఏప్రిల్ 18 వరకు హైదరాబాద్ లోని బిసి స్టడీ సర్కిల్ లో నిర్వహిస్తారు.

--పిటిసి, సంగారెడ్డి

**మీసేవాలో పన్నులు....**

గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ఉన్న అన్ని మీ-సేవా కేంద్రాల్లో ప్రజలు మునిసిపల్ పన్నులు చెల్లించవచ్చునని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్ లతో రెవిన్యూ సంబంధిత అంశాల పై ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. మునిసిపల్ పన్ను చెల్లింపులకు సంబందించి 66 డివిజన్ ల వ్యాప్తంగా ఉన్న గృహ యాజమానులకు డిమాండ్ నోటీసులు అందజేయాలన్నారు.

-పిటిసి, వరంగల్

**జగిత్యాల:**

జగిత్యాల జిల్లా నూతన ఎస్పీగా అశోక్ కుమార్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .

-పిటిసి, జగిత్యాల